ఆంధ్రజ్యోతి 23వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
బెల్లంపల్లి పట్టణ ప్రజలకు, నాయకులకు, అధికారులకు, మిత్రులకు దసరా & దీపావళి శుభాకాంక్షలు...
న్యూ గజానంద్ స్వీట్స్ హౌజ్
మా వద్ద నాణ్యతమైన, రుచికరమైన, అన్ని రకాల మిఠాయిలు లభించును
కాల్‌టెక్స్, బెల్లంపల్లి, జిల్లా: మంచిర్యాల. సెల్ నెం. 7013118716.

ఆంధ్రజ్యోతి
5
మంచిర్యాల
జిల్లా వార్తలు
బుధవారం 1 అక్టోబరు 2025

ఆంధ్రజ్యోతి 23వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
మంచిర్యాల జిల్లా గౌరవ ప్రజా ప్రతినిధులకు, ప్రభుత్వ అధికారులకు, స్వచ్ఛంద సేవా సంస్థల ప్రతినిధులకు, రక్తదాతలకు, పత్రికా మిత్రులకు మరియు మహికాణులకు...
1st Oct జాతీయ స్వచ్ఛంద రక్తదాన దినోత్సవ
విజయదశమి మరియు గాంధీ జయంతి శుభాకాంక్షలు
Lion. V. MADHUSUDHAN REDDY mjf
District Co-Ordinator, Blood Donation & Eye Camps
Indian Red Cross Society, State Managing Committee Member and Incharge Blood Bank
Mob : 98481 95963, 7780190360

సాగునీటి సంఘాలకు మోక్షం...!



- మంత్రి ప్రకటనతో చిగురిస్తున్న ఆశలు
- జిల్లాలో 1239 చెరువులు, 27 చెక్ డ్యాంలు
- కడెం ప్రాజెక్టు ద్వారా సాగునీరు
- గతంలో టీడీపీ హయాంలో సంఘాల ఏర్పాటు
- మిషన్ కాకతీయ పేరుతో అటకెక్కించిన బీఆర్ఎస్
- ప్రభుత్వ నిర్ణయంతో రైతులకు మేలు

7లో..

ఎన్నికల నియమావళిని సక్రమంగా పాటించాలి

● కలెక్టర్ కుమార్ దీపక్



మాట్లాడుతున్న కలెక్టర్ కుమార్ దీపక్

మంచిర్యాల కలెక్టరేట్, సెప్టెంబరు30 (ఆంధ్రజ్యోతి): సాధారణ పంచాయతీ ఎన్నికల నిర్వహణలో భాగంగా ఎన్నికల నియమావళిని సక్రమంగా పాటించాలని కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం కలెక్టర్ కార్యాలయం కలెక్టరేట్ చాంబర్‌లో అదనపు కలెక్టర్ చంద్రయ్యతో కలిసి రిటర్నింగ్ సహాయ అధికారులకు పంచాయతీ ఎన్నికల నిర్వహణపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పంచాయతీ ఎన్నికల ప్రకటన విడుదల అయినందున ఎన్నికల నిర్వహణకు అధికారులకు అవసరమైన శిక్షణ తరగతులు ఏర్పాటు చేశామని నామినేషన్ ప్రక్రియ నుంచి ఎన్నికల ఫలితాల వరకు అధికారులు నిబంధనలకు అనుగుణంగా పని చేయాలని ఆదేశించారు. ఎన్నికల నోటిఫికేషన్, నామినేషన్‌ల ప్రక్రియ పరిశీలన, డ్యూటీలో ఉండే అభ్యర్థుల జాబితా, ఓటరు స్లిప్‌ల పంపిణీ, మోడల్‌కోర్ ఆఫ్ కండక్ట్, పోలింగ్ కేంద్రాల ఏర్పాటు ప్రతి అంశంపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అధికారులు ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా ఎన్నికలు నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్, జడ్పీసీఈవో గణపతి, డీఈవో యాదయ్య, డీపీవో వెంకటేశ్వర్లు, డీడబ్ల్యూవో రవూఫ్‌ఖాన్‌లు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులు వేగంగా పూర్తి చేయాలి

మంచిర్యాల కలెక్టరేట్, సెప్టెంబరు30(ఆంధ్రజ్యోతి): జిల్లా కేంద్రంలో చేపడుతున్న అభివృద్ధి పనులు వేగంగా పూర్తి చేయాలని కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం పాత మంచిర్యాలలో ఇందిరమ్మ మహిళ శక్తి భవన నిర్మాణాలను పరిశీలించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మహిళల సంక్షేమం, ఆర్థిక అభివృద్ధి లక్ష్యంగా అనేక పథకాలు ప్రవేశపెట్టి అమలు చేస్తోందని స్వయం సహాయక సంఘాల ద్వారా ఇందిరా మహిళాశక్తి పథకం రుణ సౌకర్యం కల్పించి వ్యాపారాలు నిర్వహించి ఆర్థిక అభివృద్ధి చెందే విధంగా ప్రోత్సహిస్తుందన్నారు. సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

దసరా పండగ సెలవును మార్చడంలో విఫలం



మాట్లాడుతున్న హెచ్ఎంఎస్ నాయకులు

జైపూర్, సెప్టెంబరు 30 (ఆంధ్రజ్యోతి) : దసరా పండగ సెలవును అక్టోబరు 3కు మార్చడంలో గుర్తింపు సంఘం ఏఐటీయూసీ, ప్రాతినిధ్య సంఘం ఐఎన్‌టీయూసీలు విఫలమయ్యాయని హెచ్ఎంఎస్ నాయకులు పేర్కొన్నారు. మంగళవారం ఇందారం 1ఏ గని, ఓసీపీలో కార్మికులతో కలిసి నిరసన వ్యక్తం చేశారు. నాయకులు మాట్లాడుతూ అక్టోబరు 2న గాంధీ జయంతి రోజునే దసరా పండగ రావడంతో కార్మికులు పండగను జరుపుకోలేక పోతున్నారన్నారు. పండగ సెలవును మూడవ తేదీకి మార్చాలని కార్మికులు, వారి కుటుంబీకులు ఎంత ఆశతో ఎదురు చూసినా జరగలేదన్నారు. ఈ రెండు సంఘాలు ఈ సమస్యను పరిష్కరించడంలో విఫలమయ్యాయన్నారు. కార్మికుల మనోభావాలకు అనుగుణంగా దసరా పండగ సెలవును అక్టోబరు 3కు మార్చాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు సారయ్య, సాయికుమార్, పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి 23వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
తాండూర్ మండల ప్రజలకు, నాయకులకు, అధికారులకు, కార్మికులకు, రైతులకు, ప్రజాప్రతినిధులకు, శ్రేయోభిలాషులకు,
దసరా & దీపావళి శుభాకాంక్షలు
గట్టు సంతోష్ కుమార్

దసరా & దీపావళి శుభాకాంక్షలు
పెందోర్ చందు

దసరా - దీపావళి శుభాకాంక్షలు
దర్శనాల రమేష్

ఆంధ్రజ్యోతి 23వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
దసరా - దీపావళి శుభాకాంక్షలు

విజయదశమి శుభాకాంక్షలు
మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం కార్యాలయం - హాజీపూర్

విజయదశమి శుభాకాంక్షలు
ప్రైవేటు స్కూల్స్ అసోసియేషన్ - హాజీపూర్

విజయదశమి శుభాకాంక్షలు

విజయదశమి శుభాకాంక్షలు
హాజీపూర్ మండల ఫెర్టిలైజర్స్ అసోసియేషన్

ఆంధ్రజ్యోతి 23వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
కాసిపేట మండల ప్రజలకు, నాయకులకు, అధికారులకు, కార్మికులకు, రైతులకు, మహిళలకు, ప్రజాప్రతినిధులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు,
దసరా & దీపావళి శుభాకాంక్షలు
కాంగ్రెస్ పార్టీ కమిటీ - కాసిపేట, జిల్లా: మంచిర్యాల.

దసరా & దీపావళి శుభాకాంక్షలు
సపాట్ శంకర్

దసరా & దీపావళి శుభాకాంక్షలు
దుస్స విజయ - చందు

BMS
దసరా, దీపావళి శుభాకాంక్షలు

23 వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

ఆంధ్రజ్యోతి 23వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
రహదారి భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత
నిబంధనలు పాటిద్దాం - ప్రమాదాలు నివారిద్దాం
జిల్లా రవాణా శాఖ అధికారులు, మంచిర్యాల

తెలంగాణ భూభారతి
విజయదశమి శుభాకాంక్షలు
తహసీల్దార్ కార్యాలయం - హాజీపూర్, జి॥ మంచిర్యాల

ఆంధ్రజ్యోతికి 23వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
దసరా, దీపావళి శుభాకాంక్షలు
రియాజ్ అహ్మద్

సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (SCWU)
AITUC అనుబంధం, శ్రీరాంపూర్ డివిజన్ కమిటీ
సింగరేణి కార్మికులకు, దసరా, దీపావళి యూనియన్ నాయకులకు, అధికారులకు, శుభాకాంక్షలు

దసరా మరియు దీపావళి శుభాకాంక్షలు
VERA HERO
GST Offer
ఆంధ్రజ్యోతి 23వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
Address: H.No. 1-177/13-2, Maruthi Nagar, Opp: HP Petrol Bunk, Hi-Tech City, MANCHERIAL. Cell: 9154973681, 9154973689

విద్యార్థినీ విద్యార్థులకు, తల్లిదండ్రులకు, ప్రజా ప్రతినిధులకు, ప్రభుత్వ అధికారులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు,
దసరా-దీపావళి పండుగ శుభాకాంక్షలు
ఎర్ర చంద్రశేఖర్
చైర్మన్, రాఘవేంద్ర విద్యా సంస్థలు
మాజీ జడ్పీటీసీ, జన్నారం
ఎర్ర మహేష్
ఎర్ర నరేష్
ఎర్ర సంపత్
కరస్పాండెంట్
RAGAVENDRA'S LITTLE HANS E/M HIGH SCHOOL
KARIMALA JUNIOR COLLEGE
PONKAL, Mdl: JANNARAM, Dist. Mancherial, Telangana.
ఆర్.కె. టెక్నో హై స్కూల్, లక్సెట్టిపేట.
రాఘవేంద్ర లిటిల్ హాన్స్ అప్పర్ ప్రైమరీ E/M స్కూల్, కడెం.

ఎన్నికల ప్రవర్తనా నియమావళి పాటించాలి



మాట్లాడుతున్న కలెక్టర్ వెంకటేష్ దోత్రే

ఆసిఫాబాద్, సెప్టెంబరు 30 (ఆంధ్రజ్యోతి): స్థానిక సంస్థల ఎన్నికల్లో భాగంగా ప్రవర్తనా నియమావళిని కచ్చితంగా పాటించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ భవన సమావేశ మదిరంలో ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు, సర్పంచ్, వార్డు స్థానాల ఎన్నికల నిర్వహణపై మంగళ వారం అధికారులు, గుర్తింపు రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జడ్పీటీసీ, ఎంపీటీసీ, సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికల నోటిఫికేషన్ వెలుడినందున అన్ని రాజకీయ పార్టీలు ఎన్నికల ప్రవర్తన నియమావళిని కచ్చితంగా పాటించాలని తెలిపారు. జిల్లాలో 15 జడ్పీటీసీలు, 127 ఎంపీసీటీ స్థానాలు, 335 గ్రామ పంచాయతీలు, 2874 వార్డు సభ్యుల స్థానాలు రాష్ట్ర ఎన్నికల సంఘం ఎన్నికల కార్యాచరణ విడుదల చేసిందని తెలిపారు. ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు రెండు విడుదలుగా నిర్వహించనున్నామని చెప్పారు. మొదటి విడతలో 8 మండలాలు, రెండో విడుతలో 7 మండలాలకు ఎన్నికలు నిర్వహించనున్నామని తెలిపారు. సర్పంచ్ ఎన్నికలు 7 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంటల వరకు ఉంటుందని, మధ్యాహ్నం 2 గంటల నుంచి ఓట్ల లెక్కింపు ఉంటుందని అన్నారు. అదే రోజు ఉప సర్పంచ్ ఎన్నిక జరుగుతుందన్నారు. ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల ఓటింగ్ పూర్తయిన తరువాత బ్యాలెట్ బాక్సులు స్ట్రాంగ్ రూంలో భద్రపరిచి రెండు అంచలుగా పోలీసు భద్రత కల్పించేం దుకు ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. సమావేశంలో జడ్పీ సీఈవో లక్ష్మీనారాయణ, డీపీవో భిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

ప్రత్యేక పూజలు..అన్నదానం



ఆసిఫాబాద్‌లో కుంకుమార్చన పూజల్లో పాల్గొన్న మహిళలు

ఆసిఫాబాద్‌రూరల్, సెప్టెంబరు 30 (ఆంధ్రజ్యోతి): దుర్గాదేవి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఆయా మండపాల వద్ద ప్రత్యేక పూజలు, అన్నదానాలు కొనసాగుతున్నాయి. మంగళవారం తొమ్మిదో రోజు దుర్గాష్టమని పురస్కరించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. పట్టణంలోని పైకాజీనగర్, సాయినగర్, తదితర కాలనీల్లో మహిళలు సామూహిక కుంకుమార్చన పూజలు అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పండితులు సాయి, ప్రసాద్, నిర్వహకులు మహేష్, శ్రీనివాస్, గిరిగౌడ్, ప్రదీప్, శ్రావణ్, శంకర్, దత్తు, ఆశీష్, గిరీష్ తదితరులు పాల్గొన్నారు.

రెబ్బెన, (ఆంధ్రజ్యోతి): ఇందిరానగర్ గ్రామం లోని శ్రీ కనక దుర్గాదేవి స్వయంభూ మహంకాళి దేవస్థానంలో నవరాత్రి ఉత్సవాలు ఘనంగా కొనసాగుతున్నాయి. మంగళవారం అమ్మ వారు దుర్గాదేవి అలంకరణలో దర్శనమి వ్వడంతో భక్తులు పెద్దసంఖ్యలో తరలివచ్చి మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయ అధ్యక్షుడు తిరుపతిగౌడ్ ఆధ్వర్యంలో అన్నప్రసాద వితరణ చేపట్టారు.

యూరియా కోసం రైతుల బారులు



దహెగాంలో బారులు తీరిన రైతులు

దహెగాం, సెప్టెంబరు 30 (ఆంధ్రజ్యోతి): దహెగాం మండలంలో యూరియా కోసం మంగళవారం రైతుల బారులు తీరారు. మండలంలోని గిరివెల్లి రైతువేదిక వద్ద చంద్రపల్లి, గెర్రె, చిన్నరాస్పెల్లి, అమర్‌గొండ, ఖర్జీ, ఈటపల్లి గామాలకు చెందిన రైతు లు ఉదయం నుంచి బారులు తీరగా 444 బస్తాల యూరియా పంపిణీ చేసినట్లు ఏవో రామకృష్ణ తెలిపారు.

మూతపడ్డ దాల్ మిల్లులు

- తుప్పుపడుతున్న యంత్ర పరికరాలు
- పట్టించుకోని అధికారులు, మహిళాసంఘాలు



వాంకిడిలోని దాల్‌మిల్లు

వాంకిడి, సెప్టెంబరు 30 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో ఏర్పాటు చేసిన దాల్‌మిల్లులు అధికారులు పట్టించుకోకపోవడంతో మూతపడ్డాయి. జిల్లాలో గిరిజన మండలాల రైతులు పండిస్తున్న పంటలకు సరైన గిట్టుబాటు ధర లేక దళారులకు విక్రయించి నష్టపోవల్సిన పరిస్థితి ఉంటుంది. ఈ నేపథ్యంలో కంది, జొన్న సాగుచేసుకునే గిరిజన రైతులను ఆదుకోవాలన్న ఉద్దేశంతో వన బంధు కల్యాణ యోజన పథకం కింద సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థ (ఐటీడీఏ) ఆధ్వర్యంలో జిల్లాలోని వాంకిడి, తిర్యాణి మండలాల్లో గత ప్రభుత్వం దాల్‌మిల్లు కేంద్రాలను ఏర్పాటు చేసింది. వీటి నిర్వహణతో గిరిజన రైతులకు గిట్టుబాటు ధర లభించగా మరోవైపు మహిళా ఉత్పత్తిదారు సంఘాలకు వాటా రుపేణా లాభాలు అందాయి. దాల్‌మిల్లులు కొన్నేళ్ల పాటు మంచి ఫలితాలు ఇవ్వగా అనంతరం వీటి నిర్వహణను అధికా రులు పట్టించుకోకపోవడంతో మిల్లులు మూతపడ్డాయి. ఫలితంగా రైతు, మహిళా సంఘాల సభ్యులకు ఉపాధి లేకుండా పోతుంది.

ఐటీడీఏ పీవో చొరవతో..

గిరిజన మహిళా సంఘాలను బలోపేతం చేయాలనే సంకల్పంతో అప్పటి ఐటీడీఏ పీవో ఆర్వీ కర్ణన్ దాల్‌మిల్లుల ఏర్పాటుకు కృషి చేశారు. 2017లో వాంకిడి, తిర్యాణి మండల కేంద్రాల్లో రూ. 7.80 లక్షలతో మినీ దాల్‌మిల్లు కేంద్రాలను ఏర్పాటు చేశారు. వాంకిడిలో దాల్‌మిల్లుతో పాటు అదనంగా జొన్నపిండి, రవ్వ, తయారు చేసేందుకు రూ. 4 లక్షలతో యంత్రాలను ఏర్పాటు చేశారు. కెరమెరి మండలంలో ఉత్పత్తిదారుల సంఘాల ఆధ్వర్యంలో కందులు కొనుగోలుచేపట్టారు. ఇక్కడ కొనుగోలు చేసిన కందులను వాంకిడి దాల్‌మిల్లులో పప్పు తయారు చేసి విక్రయించేవారు. తయారు చేసిన పప్పులను ప్రభుత్వ ఆశ్రమ పాఠశాలలకు పంపిణీ చేసే వారు. ఇప్పటికీ ఆశ్రమ పాఠశాలలకు పంపిణీ చేసిన పప్పుకు సంబంధించిన డబ్బులు రావాల్సి ఉందని అధికారులు చెబుతున్నారు.

అధికారుల పర్యవేక్షణ లేక

కొన్నాళ్లపాటు దాల్ మిల్లులు లాభాల బాటలో నడవగా మహిళా సంఘాలకు సైతం లాభాల వాటా అందేది. క్రమేణా ఉన్నతాధికారుల పర్యవేక్షణ కొరవడి కింది స్థాయి అధికారులు తమ కేమి పట్టనట్లు వ్యవహారించడంతో అవి నష్టాల బారిన పడ్డాయి. దీంతో మూడేళ్ల నుంచి యంత్రాలు మూలన పడి తుప్పు పట్టాయి. ఉన్నతాధి కారులు సైతం చొరవ చూపకపోవడంతో ఆయా మండలాల్లో కందుల కొనుగోళ్లు సైతం నిలిచిపోయాయి. ఫలితంగా రూ. లక్షల విలువైన యంత్రాలు నిరుపయోగంగా మారాయి. ఉన్నతాధికారులు దృష్టి సారించి దాల్ మిల్లులను పునఃప్రారంభిస్తే ఉపాధి లభిస్తుందని మహిళా సంఘాల సభ్యులు చెబుతున్నారు.



నిరుపయోగంగా మిల్లులోని యంత్రాలు

పునఃప్రారంభించేలా చర్యలు..

కోనయ్య ఏపీఎం, ఇందిరాక్రాంతి పథకం



పునఃప్రారంభించేలా చర్యలు తీసుకుంటాం. వాంకిడి మండలానికి ఏపీఎంగా ఇటీవలే బదిలీపై వచ్చాను. దాల్ మిల్లులు పని చేయడం లేదని తెలిసింది. దాల్ మిల్లును పరిశీలించాం. దాల్ మిల్లులు ప్రారంభంలో లాభాల బాటలో నడిచాయి. క్రమేణా నష్టాల బారిన పడ్డాయి. మూడేళ్ల నుంచి దాల్‌మిల్లుల నిర్వహణ కొనసాగడం లేదు. ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి చర్యలు తీసుకుంటాం.

పేకాట స్థావరంపై దాడి

కాగజ్‌నగర్ టౌన్, సెప్టెంబరు 30 (ఆంధ్రజ్యోతి): కాగజ్‌నగర్ మండలంలోని బారెగూడ గ్రామ శివారలో పేకాట స్థావరంపై మంగళవారం దాడి చేసిన ఏడుగురిని పట్టుకున్నట్లు కాగజ్‌నగర్ రూరల్ ఎస్సై సందీప్ తెలిపారు. గ్రామ శివారలో పేకాట ఆడుతున్నట్లు వచ్చిన సమాచారం మేరకు దాడులు నిర్వహించగా పలువురు పేకాట ఆడుతూ పట్టుబడ్డారని చెప్పారు. నిందితులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేసుర్తన్నామని ఎస్సై సందీప్ తెలిపారు.

పారిశుధ్య కార్మికులకు పూర్తి వేతనం అందజేయాలి

ఆసిఫాబాద్, సెప్టెంబరు 30 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ పాఠశాలల్లో పని చేసే పారిశుధ్య కార్మికులకు పూర్తి స్థాయిలో వేతనాలు చెల్లించాలని పీఆర్టీయూ టీఎస్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు శ్రీనివాసరావు, అనిల్ మంగళవారం ప్రకటనలో కోరారు. విద్యార్థుల హాజరుకు సంబంధం లేకుండా వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ప్రస్తుతం పండుగల నేపథ్యంలో ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

ఇన్సెంటివ్ చెల్లించాలి

రెబ్బెన, సెప్టెంబరు 30 (ఆంధ్రజ్యోతి): సింగరేణి అన్ని విభాగాల కాంట్రాక్టు కార్మికులకు తక్షణమే యజమాన్యం రూ.5,500 దసరా ఇన్సెంటివ్ చెల్లించాలని ఏఐటీయూసీ బెల్లంపల్లి రీజియన్ అధ్యక్షుడు ఉపేందర్, బ్రాంచి వర్కింగ్ ప్రసిడెంట్ నర్సయ్య మంగ ళవారం ఒక ప్రకటనలో కోరారు. యాజమాన్యం చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. పండుగల వేళ కాంట్రాక్టు కార్మికులు ఇబ్బంది పడకుండా చూడాలని కోరారు.

సేవలు అభినందనీయం

మందమర్రిటౌన్, సెప్టెంబరు 30 (ఆంధ్రజ్యోతి): మున్సిపాలిటిలో జూనియర్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తూ ఉద్యోగ విరమణ పొందుతున్న ఎన్. రాజుకు మార్ చేసిన సేవలు అభినందనీయమని మున్సిపల్ కమిషనర్ టి. రాజలింగు అన్నారు. ఉద్యోగ విరమణ పొందుతున్న రాజుకుమార్ మంగళవారం ఆత్మీయ సన్మానం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ఉద్యోగంలో చేరినప్పుడు విరమణ అనేది అనివార్యమని పేర్కొన్నారు. అనంతరం శాలువాతో సత్కరించి జ్ఞాపికను అందజేశారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఆఫీసర్ పి. కృష్ణ ప్రసాద్, మేనేజర్ టి. రాజేశ్వరి, ఇంచార్జీ సానిటరి ఇన్స్‌పెక్టర్ బి. శ్రీనివాస్, జూనియర్ అసిస్టెంట్లు ఈ. వసంత్, విమల రాణి, వినయ్ శామ్యూల్, వార్డు ఆఫీసర్లు , బిల్ కలెక్టర్లు, ఎలక్ట్రిషన్ కుమార్ స్వామి పాల్గొన్నారు.

హిందూ సంస్కృతిని భావితరాలకు అందించాలి



మాట్లాడుతున్న ఆర్ఎస్ఎస్ సహ ప్రాంత ప్రచారక్ ప్రభుకుమార్

చింతలమానేపల్లి, సెప్టెంబరు 30 (ఆంధ్రజ్యోతి): హిందూ సంస్కృతిని కాపాడి భవిష్యత్ తరాలకు అందించాలని ఆర్ఎస్ఎస్ తెలంగాణ ప్రాంత సహ ప్రాంత ప్రచారక్ ప్రభుకుమార్ అన్నారు. చింతలమానేపల్లి మండలంలో విజయద శమి ఉత్సవం మంగళ వారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్ఎస్ఎస్ స్థాపించి వంద సంవత్సరాలు పూర్తి చేసుకుంటున్న సందర్భంగా దేశ వ్యాప్తంగా శత జయంతి ఉత్సవాలు నిర్వహిస్తున్నా మని అన్నారు. భారతీయులందరు పంచ పరి వర్తన్ విష యాలు కుటుంబ ప్రబోదన్, సామా జిక సమరసత, స్వదేశీ, పర్యావ రణం, పౌర విధులు అమలు చేయాలని కోరారు. కార్యక్రమంలో ఉత్సవ సమితి సభ్యులు ఆర్ఎస్ఎస్ స్వయం సేవకులు తదితరులు పాల్గొన్నారు.

బౌద్ధ ఉపాసకులు తరలిరావాలి

వాంకిడి, సెప్టెంబరు 30 (ఆంధ్రజ్యోతి): మహారాష్ట్ర నాగ్‌పూర్ దీక్ష భూమిలో గురువారం నిర్వహించే ధమ్మ చక్రపరివర్తన్ దివస్ కార్యక్రమానికి బౌద్ధ ఉపాసకులు తరలిరావాలని బీఎస్ఐ జిల్లా అధ్యక్షుడు అశోక్ కోరారు. మండలంలోని ఖమాన బంబార, వాంకిడి గ్రామాల్లో మంగళవారం ధమ్మ చక్ర పరివర్తన దినోత్సవ పోస్టర్లను విడుదల చేశారు. కార్యక్రమంలో భారతీయ బౌద్ధ మహాసభ నాయకులు జయరాం, విజయ్, రోషన్, శ్యాంరావు, రాజేశ్వర్, పాండుజీ, యశ్వంత్, ఆశన్ తదితరులు పాల్గొన్నారు.

నాలుగు ఉద్యోగాలు సాధించిన గుడిపేట వాసి



శ్రావణ్(ఫైల్)

హాజీపూర్, సెప్టెంబరు 30 (ఆంధ్రజ్యోతి): మండలంలోని గుడిపేట గ్రామానికి చెందిన లెక్కల శ్రావణ్ నాలుగు ప్రభుత్వ కొలువులు సాధించాడు. ఇటీవల గ్రూప్-2లో స్టేట్ 97వ ర్యాంక్ సాధించి అసిస్టెంట్ సోషల్ వెల్ఫేర్ ఆఫీసర్ ఉద్యోగానికి ఎంపికయ్యాడు. గతంలో పంచాయతీ సెక్రటరీ జిల్లా 1ర్యాంక్, స్టేట్ 10వ ర్యాంక్ సాధించాడు. కొద్ది రోజులు పంచాయతీ సెక్రటరీగా విధులు నిర్వహించిన అనంతరం ఉద్యోగానికి రాజీనామా చేసి మళ్లీ చదువుపై దృష్టిపెట్టాడు. నాలుగేళ్ల అనంతరం గ్రూప్-3 స్టేట్ 39వ ర్యాంక్, గ్రూప్-4జిల్లా 10 వర్యాంక్, రాష్ట్ర స్థాయిలో 210వ ర్యాంక్ సాధించాడు. బెల్లంపల్లిలోని రెవెన్యూ కార్యాలయంలో ఉద్యోగం చేస్తున్నాడు. గ్రూప్-2లో ఉద్యోగం సాధించడం పట్ల గ్రామస్తులు శ్రావ ణ్‌ను సరస్వతి పుత్రుడు అంటూ అభినందించారు.

స్థానిక సంస్థల్లో విజయం కోసం కృషి చేయాలి

చెన్నూరు, సెప్టెంబరు 30 (ఆంధ్రజ్యోతి): స్థానిక సంస్థల ఎన్నికల్లో సీపీఐ పార్టీ అభ్యర్థుల విజయం కోసం కృషి చేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్ పేర్కొన్నారు. మంగళవారం చెన్నూరులో ముఖ్య నాయకులతో సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లా డుతూ స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎంపీటీసీ, సర్పంచు, జెడ్పీటీసీ, వార్డుల సభ్యుల గెలుపు కోసం నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలన్నారు. అనంతరం జాతీయ కౌన్సిల్ సభ్యులుగా ఎన్నికై మొదటి సారిగా చెన్నూరుకు వచ్చిన లక్ష్మణ్‌ను నాయకులు ఘనంగా సన్మానిం చారు. ఈ కార్యక్రమంలో నాయకులు సమ్మయ్య, చందు, మధునయ్య, నారాయణ, లక్ష్మీనారాయణ, రంజిత్, వెంకటి తదితరులు పాల్గొన్నారు.

గుంతల రోడ్డు.. రాకపోకలకు అవస్థలు



ప్రధాన రోడ్డుపై ఏర్పడిన గుంతలు

జైనూర్, సెప్టెంబరు 30 (ఆంధ్రజ్యోతి): ఆసిఫాబాద్ నుంచి జైనూరు మీదుగా ఆదిలాబాద్ వరకు రాకపోకలు నిర్వహిస్తున్న రోడ్డుపై ఇటీవల కురిసిన భారీ వర్షాలకు గంతలు పడి అధ్వానంగా మారింది. భారీ వర్షాలకు గుంతల్లో నీరు చేరడంతో వాహనదారులు రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. జైనూర్ మండలంలోని పవర్‌గూడ నుంచి మండల కేంద్రం వరకు ఉన్న రోడ్డుపై సుమారు 40కి పైగా గుంతలు పడ్డాయి. దీంతో వాహనాల రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ముఖ్యంగా జైనూరు ప్రాంతంలో పెద్దపెద్ద గుంతలు పడడంతో వాహనదారులు అదుపు తప్పి పడిపోతన్నారు. పలువురు గాయపడిన ఘటనలు సైతం చోటు చేసుకున్నాయి. ఉన్నతాధికారులు సైతం ఈ రోడ్డుపై రాకపోకలు సాగిస్తున్నా మరమ్మతులకు నోచు కోవడం లేదని ప్రజలు వాపోతున్నారు. జైనూరు ప్రాంతంలో రోడ్డు అధ్వానంగా మారిందని అసెంబీలో సైతం ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవ లక్ష్మి ప్రస్తావించారు. నిధులు మంజూరు చేసి రోడ్డుకు మరమ్మతులు చేపట్టాలని కోరారు. కానీ ఇప్పటి వరకు ప్రభుత్వం నుంచి కానీ, అధికారుల నుంచి ఎలాంటి చర్యలు లేక పోవడంతో ప్రజలు ఆవేదన చెందుతున్నారు.

పురుగుల మందు తాగి ఒకరి ఆత్మహత్య

కెరమెరి, సెప్టెంబరు 30 (ఆంధ్రజ్యోతి): చేతికి వచ్చిన పంటను అడవి పందులు ధ్వంసం చేయడంతో మంగళవారం తుమ్మగూడకు చెందిన అరవింద్ (38) అనే వ్యక్తి పు రుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. తుమ్మగూడ శివారులో తన కు ఉన్న పది ఎకరాల భూమిలో చేతికి వచ్చే సమయంలో పంటను అడవి పం దులు ధ్వంసం చేశాయి. దీంతో ఆత్మహత్యకు పాల్పడినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

స్వామి వారికి ప్రత్యేక పూజలు

సిర్పూర్(టి), సెప్టెంబరు 30 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని వేంకటేశ్వరస్వామి ఆలయంలో కొనసాగుతున్న బ్రహోత్సవాల్లో మాజీ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప సతీమణి రమాదేవి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి వారికి పట్టువస్త్రాలు సమర్పించారు. ఆమె వెంట సంతోష్, శ్రీనివాస్, మహష్, రాజన్న, సాయితేజ తదిత రులు ఉన్నారు.

ఉద్యోగ అవకాశాలు కల్పించాలి

కెరమెరి, సెప్టెంబరు 30 (ఆంధ్రజ్యోతి): అటవీ శాఖలో ఉద్యోగ అవకాశాలు కల్పించాలని మంగళవారం రేంజ్ అధికారి మజారోద్దీన్‌కు ఆదివాసీ తుడుం దెబ్బ నాయకులు కోవ విజయ్‌కుమార్ వినతి పత్రం సమర్పించారు. అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు పాల్గొన్నారు.

గ్రూప్-1 ఉద్యోగం సాధించడం అభినందనీయం



సాయిశ్రీజకు సన్మానం చేస్తున్న జీఎం శ్రీనివాస్

శ్రీరాంపూర్, సెప్టెంబరు 30 (ఆంధ్రజ్యోతి): సింగరేణి ఉద్యోగి కూతురు గ్రూప్-1లో ప్రతిభ చూపి ఉద్యోగం పొందడం అభినందనీయమని శ్రీరాంపూర్ జీఎం ఎం. శ్రీనివాస్ అన్నారు. ఏరియా వర్క్‌షాప్‌లో జనరల్ అసిస్టెంట్‌గా పనిచేసే చుంచు పోషం కూతురు చుంచు సాయి శ్రీజ బీసీ వెల్ఫేర్ ఆఫీసర్‌గా ఉద్యోగం సాధించడంతో జీఎం కార్యాలయంలో ఆమెను శాలువాతో సత్కరించారు. అనంతరం జీఎం మాట్లాడారు. సింగరేణి సంస్థలో పనిచేసే ఉద్యోగుల పిల్లలు రాష్ట్ర స్థాయి పోటీ పరీక్షల్లో ప్రతిభ చూపి ఉన్నతోద్యోగాలు సాధించడం సంతోషదాయకమన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓ టు జీఎం సత్యనారాయణ, డీజీఎం (పర్సనల్) అనిల్‌కుమార్, డీజీ ఎం (ఐఈడీ) రాజన్న, క్వాలిటీ మేనేజర్ కె వెంకటేశ్వర్ రెడ్డి, సీనియర్ పీవో పి కాంతారావు, తదితరులు పాల్గొన్నారు.

పారిశుధ్య కార్మికుల సేవలు ప్రశంసనీయం

శ్రీరాంపూర్, (ఆంధ్రజ్యోతి): పారిశుధ్య విభాగం కార్మికుల సేవలు ప్రశంసనీయం శ్రీరాంపూర్ ఏరియా జీఎం ఎం శ్రీనివాస్ అన్నారు. స్వచ్ఛతాహీ సేవా-2025లో భాగంగా డిప్యూటీ సీఎంఓ డాక్టర్ రమేష్‌బాబు ఆధ్వర్యంలో ఆర్‌కే 8 డిస్పెన్సరీలో ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. సింగరేణిలో పనిచేస్తున్న, పరిసర ప్రాంత పారిశుధ్య కార్మికుల ఆరోగ్య పరిరక్షణకు వైద్య శిబిరం ఏర్పాటు చేశారన్నారు. వారు ఆరోగ్యంగా ఉంటూ ప్రజల ఆరోగ్యాలను రక్షిస్తున్నారన్నారు. అనంతరం వ్యక్తిగత రక్షణ పరికరాలైన గ్లౌజులు అందించారు. 50 మంది పారిశుధ్య సిబ్బందికి వైద్య పరీక్షలు చేసి, ఉచితంగా మందులు పంపిణీ చేశారు. సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఏఐటీ యూసీ బ్రాంచ్ కార్యదర్శి ఎస్‌కే బాజీసైదా, డీజీఎం(సివిల్) ఆనంద్ కుమార్, పర్యావరణ అధికారి హనుమాన్ గౌడ్, డాక్టర్ మురళీధర్, మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ లోకనాథ్ రెడ్డి, డాక్టర్ సాయి నిఖిత, సహాయ పిట్ కార్యదర్శి రమణ, ఏఐటీయూసీ నాయకులు మోత్కూరి కొమురయ్య, బద్రి బుచ్చయ్య, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

సేవలతోనే గుర్తింపు

శ్రీరాంపూర్, సెప్టెంబరు 30 (ఆంధ్రజ్యోతి): సేవలతోనే ఉద్యోగులకు గుర్తింపు లభిస్తుందని ఆర్‌కే 7 మేనేజర్ తిరుపతి అన్నారు. జనరల్ అసిస్టెంట్ బోడకుంట తిరుపతి మంగళవారం రిటైర్ కాగా ఆయనను సన్మానించారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ ఉపాధ్యక్షుడు కొట్టె కిషన్‌రావు, అండర్ మేనేజర్లు రాము, నరేష్, మనోజ్, పిట్ ఇంజనీర్ ప్రవీణ్, సంక్షేమాధికారి సంతన్, పిట్ కార్యదర్శి సారయ్య తదితరులు పాల్గొన్నారు.

కార్మికుల సమస్యల పరిష్కారంలో విఫలం

శ్రీరాంపూర్, సెప్టెంబరు 30 (ఆంధ్రజ్యోతి): కార్మికుల సమస్యల పరిష్కారంలో గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాలు విఫలమయ్యాయని హెచ్ఎంఎస్ ఏరియా కార్యదర్శి పొన్నగంటి అశోక్ కుమార్ అన్నారు. ఏరియా వర్క్‌షాప్‌లో యూనియన్ ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, అక్టోబర్ 2వ తేదీన గాంధీ జయంతి, దసరా పండుగలు వస్తున్నాయన్నారు. దసరా సెలవును 3వ తేదీకి మార్చాలని కార్మికులు ఆకాంక్షిస్తుండగా, యాజమాన్యంపై ఒత్తిడి తేవడంలో ఏఐటీయూసీ, ఐఎన్‌టీయూసీ దారుణంగా విఫలమయ్యాయన్నారు. దేశంలో ఇతర బొగ్గు సంస్థల్లో సెలవును మార్చాలని నిర్ణయించగా, సింగరేణిలో ఆ ఊసే లేదన్నారు. ఈ రెండు సంఘాలు యాజమాన్యంతో కుమ్మక్కయ్యాయని, కార్మికులు, వారి కుటుంబ సభ్యుల సంతోషంపై నీళ్ల చల్లాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. దసరా సెలవును మరో రోజుకు మార్పు చేయాలని హెచ్ఎంఎస్ పక్షాన ఆయన యాజమాన్యాన్ని కోరారు. కార్యక్రమంలో పిట్ కార్యదర్శి వినయ్ కుమార్, నాయకులు, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.



అదనపు బొగ్గు ఉత్పత్తిని సాధించాలి



మాట్లాడుతున్న జీఎం రాధాక్రిష్ణ

మందమర్రిటౌన్, సెప్టెంబరు 30 (ఆంధ్రజ్యోతి): మందమర్రి ఏరియాకు 2025-26 ఆర్థిక సంవత్సరానికి నిర్దేశించిన ఉత్పత్తి లక్ష్యంతో పాటు అదనపు బొగ్గు ఉత్పత్తిని సాధించాలని ఏరియా జీఎం రాదా క్రిష్ణ తెలిపారు. స్థానిక జీఎం కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఉద్యోగుల గైర్హజరు ప్రభావం ఉత్పత్తిపై పడుతుందని చెప్పారు. కార్మిక సంఘాల నేతలు ఉద్యోగులను విధులకు హాజరయ్యేలా చూడాలని కోరారు. ఇప్పటికే ప్రతి నెలా కౌన్సెలింగ్ ఇస్తున్నామని చెప్పారు. ఏరియాలో ఇప్పటి వరకు 60శాతం ఉత్పత్తిని సాధించామని తెలిపారు. దీనిలో కేకే5గనిలో ఉత్పత్తిలో ముందుందని తెలిపారు. ప్రమాదరహిత ఉత్పత్తే సంస్థ లక్ష్యమని అన్నారు. ఉద్యోగుల సంక్షేమానికి యాజమాన్యం పెద్దపీట వేస్తుందని తెలిపారు. కార్మిక కాలనీల్లో అభివృద్ధి పనులు కూడా చేపడుతున్నామని తెలిపారు. కార్యక్రమంలో ఎస్ఓటు జీఎం విజయ ప్రసాద్, పర్సనల్ మేనేజర్ ఎస్ శ్యాంసుందర్, డీజీఎం ఎఫ్ అండ్ఏ ఆర్‌వీఎస్ఆర్‌కే ప్రసాద్, ఎస్ఈ కిరణ్ కుమార్, సీనియర్ పీవో శంకర్ పాల్గొన్నారు.

బంగారు మైసమ్మ ఆలయంలో చండీ యాగం



చండియాగం వద్ద పూజలు నిర్వహిస్తున్న ఎమ్మెల్యే వినోద్

బెల్లంపల్లి, సెప్టెంబరు 30 (ఆంధ్రజ్యోతి): మండలంలోని కన్నాల గ్రామంలో గల బంగారు మసమ్మ ఆలయంలో మంగళవారం వేదపండితులు చండీయాగం నిర్వహించారు. ఈ యాగానికి ఎమ్మెల్యే వినోద్ హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. నియోజకవర్గ ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని అమ్మవారికి మొక్కుకున్నారు. ఈ కార్యక్రమంలో బంగారు మైసమ్మ ఆలయ కమిటీ చైర్మన్ రాజలింగు, టీపీసీసీ రాష్ట్ర ప్రచార కమిటీ కన్వీనర్ నాతరి స్వామి, సీనియర్ నాయకులు చిలుముల శంకర్, బండి ప్రభాకర్‌లు పాల్గొన్నారు.

నిత్యావసర సరుకులు, దుస్తుల పంపిణీ



వృద్ధులకు దుస్తులు పంపిణీ చేస్తున్న సతీష్ భవాని

మందమర్రిటౌన్, సెప్టెంబరు30 (ఆంధ్రజ్యోతి): జిల్లా శ్రీరాంపూర్‌లోని శ్రీసాయి అనాథ వృద్ధాశ్రమంలోని వృద్ధులకు మంగళవారం పట్టణంలోని త్రిశక్తి అష్టలక్ష్మీ కామాఖ్య దేవి ఆలయ నిర్వాహకులు నిత్యావసర సరుకులు, దుస్తులు మంగళవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సతీష్ భవాని మాట్లాడుతూ అనాథ వృద్ధులకు సేవ చేయడం బాధ్యత అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ సభ్యులు పాల్గొన్నారు.

దుర్గామాత ఆశీస్సులు అందరిపై ఉండాలి

కలెక్టర్ కుమార్ దీపక్



దుర్గ మాతకు పూజలు నిర్వహిస్తున్న కలెక్టర్ దంపతులు

మంచిర్యాల కలెక్టరేట్, సెప్టెంబరు30 (ఆంధ్రజ్యోతి): దుర్గామాత ఆశీస్సులు జిల్లా ప్రజలపై ఉండాలని కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని విశ్వనాథాలయంలో సర్వజనని దుర్గదేవి మాత ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దుర్గామాతకు కలెక్టర్ కుమార్ దీపక్ దంపతులు దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్వజనని దుర్గదేవి సంస్థ అధ్యక్షుడు బోడ ధర్మేందర్, రీణా దాసు, మాజీ మంత్రి బోడ జనార్ధన్, జిల్లా అదనపు కలెక్టర్ చంద్రయ్య, సరోజ, కారుకూరి చంద్రమొగిలి, సుధీర్, గట్టయ్య, పాల్గొన్నారు.

పోలీసుల విస్తృత తనిఖీలు



జాతీయ రహదారిపై తనిఖీలు నిర్వహిస్తున్న పోలీసులు

కోటపల్లి, సెప్టెంబరు 30 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని 63వ నెంబరు జాతీయ రహదారిపై మంగళవారం రాత్రి ఎస్ఐ రాజేందర్ ఆధ్వర్యంలో పోలీసులు విస్తృత తనిఖీలు చేపట్టారు. ఎన్నికల షెడ్యూలు విడుదల కావడంతో డబ్బులు, మద్యం సరఫరా అవుతాయనే ఉద్దేశ్యంతో తనిఖీలు చేశారు. ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేసి విడిచి పెట్టారు. ఎన్నికల నియామవళికి అనుగుణంగానే రూ. 50 వేలకు మించకుండా డబ్బులు తీసుకువెళ్లాలని దీనికి సంబంధించిన ఆధారాలు చూపెట్టాలని ఎస్ఐ పేర్కొన్నారు.

కవ్వాల్‌టైగర్‌జోన్‌లో పర్యాటకులకు అనుమతి

జన్నారం, సెప్టెంబరు30 (ఆంధ్రజ్యోతి): కవ్వాల్‌టైగర్‌జోన్ అటవి జన్నారం డివిజన్‌లో వర్షాకాలం విరామం తరువాత బుధవారం నుంచి పర్యాటకుల కోసం సఫారీలు ప్రారంభిస్తున్నట్లు అటవిశాఖ ఒక ప్రకటనలో తెలిపింది. సఫారీల చార్జీలు సాధారణ రోజుల్లో ఆరుగురి బృందానికి 3500 రూపాయలు, అదనపు సభ్యుడికి రూ.500, శుక్ర, ఆదివారాల్లో ఆరుగురికి రూ.4వేలు, అదనపు సభ్యుడికి రూ.500, ఉదయం 6.30గంటల నుంచి 8.30గంటల వరకు, 9.30 నుంచి 11.30గంటల వరకు, మధ్యాహ్నం 3.30 నుంచి 5.30 గంటల వరకు సమయాన్ని కేటాయించినట్లు తెలిపారు. ప్రకృతిని ఆస్వాదించాలనుకునేవారు బుకింగ్ కోసం 9440337315, 7382619071 సంప్రదించాలని ఎఫ్‌డీవో రామ్మోహన్ తెలిపారు.

ఆంధ్రజ్యోతి CLASSIFIEDS

LAND REQUIRED

★ భూమి కావలెను 10 నుండి 50 ఎకరాల వరకు నీటి సౌకర్యం కలిగిన వ్యవసాయ భూమి లీజుకు కావలెను. సం॥ప్ర॥ 9440522536, 7013226716

AJW-243433

3+2 స్కీం కలదు

పాఠకులకు ముఖ్య గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ఇతరత్రా నమ్మించబడిన /క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/ యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.

మేనేజర్ - ఏడివిటి

ఆంధ్రజ్యోతిలో క్లాసిఫైడ్ ప్రకటనలకై సంప్రదించండి

మంచిర్యాల :- సెల్: 99854 11038

కాగజ్‌నగర్ :- సెల్ : 99854 08147

సాగునీటి సంఘాలకు మోక్షం..!



- మంత్రి ప్రకటనతో చిగురిస్తున్న ఆశలు
- జిల్లాలో 1239 చెరువులు, 27 చెక్ డ్యాంలు
- కడెం ప్రాజెక్టు ద్వారా సాగునీరు
- గతంలో టీడీపీ హయాంలో సంఘాల ఏర్పాటు
- మిషన్ కాకతీయ పేరుతో అటకెక్కించిన బీఆర్‌ఎస్
- ప్రభుత్వ నిర్ణయంతో రైతులకు మేలు

మంచిర్యాల, సెప్టెంబరు 30 (ఆంధ్రజ్యోతి): సాగునీటి సంఘాల ఏర్పాటు అంశం మళ్లీ తెరపైకి వచ్చింది. రాష్ట్ర సాగునీటి పారుదలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి సాటు నీటి సంఘాలను ఏర్పాటు చేస్తామన్న ప్రకటనతో రైతుల్లో ఆశలు చిగురిస్తున్నాయి. పదేళ్లకు పైగా మనుగడలో లేని సాగునీటి సంఘాలను పునరుద్ధరించాలని ఇటీవల ప్రభుత్వం నిర్ణయించగా, ఈ నెల 29న సచివాలయంలో నీటిపారుదల శాఖ అధి కారులతో మంత్రి ఏర్పాటు చేసిన సమీక్షలోనూ ఆ అంశాన్ని పునరుద్ఘాటించారు. గతంలో మాదిరిగా సాగునీటి వినియోగ సంఘాలు ఏర్పాటు చేయాలని సీఎం రేవంత్ రెడ్డి నిర్ణయించినట్లు మంత్రి ఉత్తమ్ సమావేశం సందర్భంగా గుర్తు చేశారు. రాష్ట్ర వ్యవసాయ, రైతు సంక్షేమ కమిషన్ కోరిన మేరకు రాష్ట్రంలో మళ్లీ నీటి సంఘాలు ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం పూనుకోవడంతో ప్రతీ చెరువు కింద ప్రత్యేకంగా సాగునీటి సంఘాన్ని ఏర్పాటు చేయాలనే ప్రతిపాదనలపై ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. ఈ పాలక మండళ్లను ప్రస్తుతానికి నామినేషన్ విధానంలో నియ మించేందుకు సన్నాహాలు చేస్తోంది.

జిల్లాలో 1239 చెరువులు...

జిల్లాలో చిన్నవి, పెద్దవి కలిపి మొత్తం 1239 చెరు వులున్నాయి. కడెం ప్రాజెక్టు నీటిని కాలువల ద్వారా ఈ చెరువుల్లో నింపి జిల్లాలోని దండేపల్లి, లక్సెట్టిపేట, హాజీపూర్ వండలాల్లోని సుమారు మూడువేల ఎకరాల ఆయకట్టుకు సాగునీరు అందిస్తున్నారు. వీటితో పాటు జిల్లా వ్యాప్తంగా 27 వరకు చెక్‌డ్యాంలు కూడా ఉన్నాయి. గతంలో కడెం ప్రాజెక్టు పరిధిలో ఈ నీటి సంఘాలు పనిచేయగా, పదేళ్ల కాలంలో వాటి ఉనికి లేకుండా పోయింది. సాగునీటి పనులను కాపాడటంలో రైతులను భాగ స్వాములను చేయాలనే రైతు సంక్షేమ కమిషన్ కోరిక మేరకు సాగునీటి సంఘాల ఏర్పాటుకు మార్గం సుగమమైంది.

సాగునీటి సంఘాలంటే..

రైతుల సమూహాలు సాగునీటి అవసరాలను సమన్వయం చేసుకొని, నీటిని సమర్థవంతంగా ఉపయోగించుకునేందుకు కలిసి పని చేయడానికి, నీటి పంపిణీ, కాలువల నిర్వహణ, నీటి నాణ్యతా పరిరక్షణకు ఉద్దేశించి ఏర్పాటు చేసేవి సాగునీటి సంఘాలు. నీటి నిర్వహణలో ఈ సంఘాల పాత్ర ఎంతో ఉంటుంది. సాగునీటి సంఘాలు ఏర్పాటయితే నీటి నిల్వలు, పంపిణీ షెడ్యూల్ నిర్వహణను పకడ్బందీగా అవి అమలు చేస్తాయి. నీటి నాణ్యతను పరీక్షించడంతో పాటు ప్రభుత్వంతో సమన్వయం చేసుకొని, నీటి అభివృద్ధికి సంబంధించిన కార్యక్రమాలలో పాలు పంచుకుంటాయి. ఈ సంఘాలను బలోపేతం చేయడం ద్వారా నీటి వనరు లను సమర్థవంతంగా వినియోగించుకోవచ్చు.

● రైతు కమిషన్ సూచన మేరకు...

సాగునీటి వినియోగదారుల సంఘం వ్యవస్థను పునరుద్ధరించడం వల్ల సాగునీటి వనరులను సక్రమంగా వినియోగించుకోగలుగుతారని వ్యవసాయ రైతు సంక్షేమ కమిషన్ అభిప్రాయ పడుతోంది. వాటి బాగోగులు ఎప్పటికప్పుడు చూడగలుగుతామని ప్రభుత్వానికి నివేదించింది. సాగునీటిసంఘాల ఏర్పాటుకు సంబంధించి విధివిధానాలను ఖరారు చేసేందుకు కాంగ్రెస్ రాష్ట్ర నాయకుల నేతృత్వంలోని బృందం ఇప్పటికే ప్రాథమిక నివేదికను ప్రభుత్వానికి సమర్పించింది. వీటిపై మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ప్రత్యేకదృష్టి సారించిన క్రమంలో సాగునీటి సంఘాల ఏర్పాటుపై రైతుల్లో ఆసక్తి నెలకొంది. కాలువల మరమ్మతులు, నిర్వహణ పనులను చేయడానికి సాగునీటి సంఘాలకు ప్రభుత్వం నిధులు ఇవ్వనున్న దృష్ట్యానీటి వినియోగంలో అవినీతి అక్రమాలకు తావులేకుండా ఉండేందుకు మార్గదర్శకాలను పకడ్బందీగా రూపొందించడంపై ప్రభుత్వం కసరత్తు చేస్తోంది.

తొలుత చిన్న తరహా సంఘాల ఏర్పాటు...

రాష్ట్రంలో తొలుత ప్రయోగాత్మకంగా చెరువులు, కాలు వలు, తదితర చిన్ననీటి తరహా సంఘాలను ఏర్పాటు చేసి, ఆ తరువాత భారీ ప్రాజెక్టులకు విస్తరించే యోచనలో ప్రభుత్వం ఉంది. సాగునీటి సంఘాలకు కన్వీనర్‌గా నీటిపారుదల శాఖ అధికారులు ఉండనున్నారు. వారి పర్యవేక్షణలో సంఘాలు తమ కార్యకలాపాలు నిర్వహిస్తాయి. రాష్ట్రంలో ప్రస్తుతం స్థానిక సంస్థల ఎన్నికల ప్రక్రియ మొదలైనందున, ఆ ఎలక్షన్ల తరువాతనే సాగునీటి సంఘాలు ఏర్పాటు చేయనున్నారు.

అదుపు తప్పి ఢీకొన్న.. టిప్పర్,క్రేన్



జాతీయ రహదారిపై పడిన క్రేన్

నస్పూర్, సెప్టెంబరు 30 (ఆంధ్రజ్యోతి) : నస్పూర్-మంచిర్యాల మధ్య గల జాతీయ రహదారిపై మంగళవారం రాత్రి కలెక్టరేట్ చౌరస్తా వద్ద భారీ క్రేన్ యుటర్న్ తీసు కుంటుండగా అదుపు తప్పి ప్రమాదంలో టిప్పర్, భారీ క్రేన్ ఢీకొన్నాయి. ఈ ప్రమా దంలో ఏవరికి గాయాలు కాలేదు. భారీ క్రేన్ ప్రధాన రహదారిపై పడిపోవడంతో మరో భారీ క్రేన్ తీసుకువచ్చి రోడ్డు మీద నుంచి తొలగించే ప్రయత్నాలు పోలీసులు చేస్తున్నారు. రాకపోకలకు ఇబ్బందులు కలుగకుండా నస్పూర్ పోలీసులు చర్యలు చేపట్టారు.

నేడు ప్రాదేశిక ఎన్నికలపై అవగాహన కార్యక్రమం

హాజీపూర్, సెప్టెంబరు30 (ఆంధ్రజ్యోతి): జడ్‌పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల నిర్వహణ కోసం ఎన్నికల కమిషన్ కసరత్తు చేస్తోంది. దీనిలో భాగంగా నేడు అన్ని రాజకీయ పార్టీలతో కలెక్టరేట్‌లో అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేస్తున్నట్లు కలెక్టర్ కుమార్ దీపక్ ఒక ప్రకటనలో తెలిపారు. బుధవారం మధ్యాహ్నం 3గంటలకు కలెక్టరేట్‌లో రాజకీయ పార్టీల జిల్లా స్థాయి ప్రతినిధులకు ఎన్నికల ప్రవర్తన నియమావళి(ఎన్‌సీసీ)పై అవగాహన సమావేశం నిర్వహిస్తున్నట్లు దీనికి అన్ని రాజకీయ పార్టీలు హాజరుకా వాలని తెలిపారు.

ఆర్‌ఎస్‌ఎస్ వందేళ్ల ఉత్సవాలు

భీమిని, సెప్టెంబరు 30 (ఆంధ్రజ్యోతి) : ఆర్‌ఎస్‌ఎస్ వందేళ్ల స్థాపన ఉత్సవాలను మంగళవారం భీమినిలోని శివాలయం ముందు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆదరనీయ విభాగ్ సహ సంపర్క్ ప్రముఖ్ కుమ్మరి కుంట సుధాకర్ మాట్లాడుతూ ఆర్‌ఎస్‌ఎస్ 1925లో ప్రారంభమై నేడు దేశ వ్యాప్తంగా విస్తృత శాఖలతో విభిన్న రంగాల్లో దేశ భక్తి పూరిత సంస్థలతో ప్రపంచంలోని అనేక దేశాల్లో పనిచేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు పాల్గొన్నారు.

కోడ్ ఉల్లంఘిస్తే కఠిన చర్యలు

మంచిర్యాల క్రైం, సెప్టెంబరు 30(ఆంధ్రజ్యోతి) : ఎన్నికల కోడ్‌ను ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై మదరుద్దీన్ అన్నారు. మంగళవారం ఐబీ వద్ద ఎన్నికల కోడ్ సందర్భంగా నాకా బందీ ద్వారా పలు వాహనాలను తనిఖీ చేశారు. ప్రతి ఒక్కరు ఎన్నికల నిబంధనలను పాటించాలని సూచించారు. ఆయనతో పాటు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

దుర్గామాతకు ఘనంగా బోనాలు

జన్నారం, సెప్టెంబరు30 (ఆంధ్రజ్యోతి): మండలంలోని కవ్వాల్ గ్రామంలో మంగళవారం దుర్గమాతకు మంగళవారం ఘనంగా బోనాలను సమర్పించారు. ఇంటికో భోనం చొప్పున మహిళలంతా బోనాలతో ర్యాలీగా బోనాలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

వైభవంగా సద్దుల బతుకమ్మ వేడుకలు



లక్సెట్టిపేటలో బతుకమ్మ ఆడుతున్న మహిళలు..చిన్నారులు

లక్సెట్టిపేట, సెప్టెంబరు, 30 (ఆంధ్రజ్యోతి): పట్టణంతో పాటు మండలంలోని పలు గ్రామాల్లో మంగళవారం సద్దుల బతుకమ్మ వేడుకలను మహిళలు, యువతులు ఘనంగా జరుపుకున్నారు. ఉదయాన్నే ఉపవాసాలతో తీరొక్క పూలను పోగు చేసి బతుకమ్మను పేర్చి ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంత్రం బతుకమ్మలతో మహిళలు ఆయా వాడల్లో ఒక చోటికి చేరుకుని బతుకమ్మ ఆడుతూ వైభవంగా సద్దుల బతుకమ్మ పండగను జరుపుకన్నారు. అనంతరం భాజాభజంత్రీలతో బతుకమ్మలను సమీపంలోని గోదావరి, చెరువుల్లో నిమర్జనం చేసారు.

బతుకమ్మలను అద్భుతంగా తీర్చిదిద్దారు

జీఎం రాధాక్రిష్ణ

మందమర్రిటౌన్: సద్దుల బతుకమ్మ పండుగ నేపథ్యంలో తీరొక్కపూలతో అద్భుతంగా బతుకమ్మలను తీర్చిదిద్దారని మంద మర్రి జీఎం దేవేందర్ తెలిపారు. సోమవారం స్థానిక సింగరేణి పాఠశాల మైదానంలో సింగరేణి ఆధ్వర్యంలో నిర్వహించిన ఉత్తమ బతుకమ్మ పోటీల విజేతలకు బహుమతుల ప్రధానోత్సవానికి ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒక్కొక్క బతుకమ్మలను చూస్తుంటే కళ్లు ఆర్పలేదన్నారు. బతుకమ్మలను పేర్చడం అంటే అది ఓ కళే అన్నారు. ఏ పూలను ఎక్కడ అమర్చాలో మహిళలకే తెలుస్తుందని తెలిపారు.

అనంతరం ఉత్తమ బతుకమ్మ విజేతలకు బతుకమ్మలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్‌ఓటు జీఎం విజయ ప్రసాద్, పీఎం శ్యాంసుందర్, గుర్తింపు సంఘం బ్రాంచి కార్యదర్శి సలేంద్ర సత్యనారాయణ పాల్గొన్నారు.



ఉత్తమ బతుకమ్మ విజేతలకు బహుమతులు అందజేస్తున్న జీఎం

పోలింగ్ కేంద్రం మార్చకపోతే ఎన్నికలు బహిష్కరిస్తాం

కోటపల్లి, సెప్టెంబరు 30 (ఆంధ్రజ్యోతి) : గ్రామంలో ఉన్న పోలింగ్ కేంద్రాన్ని మార్చకపోతే రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలను బహిష్కరిస్తామని సిర్సా గ్రామస్థులు హెచ్చరించారు. మంగళవారం సిర్సా గ్రామానికి వెళ్లిన తహసీల్దార్ రాఘవేందర్‌రావుకు గ్రామస్థులు మూకుమ్మడిగా ఫిర్యాదు చేశారు. పోలింగ్‌కేంద్రం ఉన్న పాఠశాల భవనం గ్రామం చివర న ఉండడంతో ఎన్నికల రోజు ప్రలోభాల వాతావరణం ఏర్పడుతుందని గత ఎన్నికల్లో దాడులు జరిగాయని, పోలీసు కేసులు నమోదైన సంఘట నలున్నాయని తెలిపారు. దీంతో మహిళలు, వృద్ధులు, దివ్యాంగులు పో లింగ్ కేంద్రానికి రాలేక భయంతో వెనుదిరుగుతున్నారని పేర్కొన్నారు. ప్రత్యామ్నాయంగా పంచాయతీ కార్యాలయం, మహిళ భవన్, రైతు వేదిక లో పోలింగ్ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని కోరారు. ప్రస్తుత పోలింగ్ కేంద్రం కొనసాగితే ఒక వర్గానికే లాభం జరుగుతుందని, ప్రజాస్వామ్యానికి నష్టం వాటిల్లుతుందని, దీనికై పోరాడుతామని, ప్రలోభాలకు లొంగకుండా ఓటు వేసే వాతావరణం కల్పించాలని గ్రామస్థులు కోరారు.



తహసీల్దార్‌కు ఫిర్యాదు చేస్తున్న సిర్సా గ్రామస్థులు

కోడ్ కూసింది..ఫ్లెక్సీ తొలగింది

దండేపల్లి,సెప్టెంబరు 30 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ఎన్నికల సంఘం స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్ ప్రకటించడంతో సోమవారం నుంచి తక్షణమే ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చింది. దండేపల్లి మండలంలో వివిధ గ్రామాల్లో ప్రధాన సెంటర్ల వద్ద ఏర్పాటు చేసిన రాజకీయ పార్టీల ఫ్లెక్సీలు, కటౌట్లు, జెండాలు, ప్రచార పోస్టర్లును ఆయా గ్రామాల్లో పంచాయతీ సిబ్బంది తొలగించారు. ప్రభుత్వ కార్యాలయాల్లో ఉన్న ముఖ్యమంత్రి ఫోటోస్, క్యాలెండర్స్ పైన రాజకీయ నాయకుల ఫోటోలు ఉండడంతో వాటిని కూడా అధికారులు సిబ్బందిచే తొలగించారు. ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున ఎన్నికల కమిషన్ ఆదేశాలను అమలు చేస్తున్నామని అన్ని పార్టీల నాయకులు సహకరించాలని తహసీల్దార్ రోహిత్‌దేశ్‌పాండే, ఎంపీడీవో ప్రసాద్, ఎస్సై తీహసీనొద్దీన్ కోరారు.

జైపూర్ : స్థానిక సంస్థల ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చినందన మంగళవారం జైపూర్ మండల కేంద్రంలోని వివిధ పార్టీల ఫ్లెక్సీలు, జెండాలు, హోర్డింగ్‌లను తొలగించాలని ఎంపీవో శ్రీపతి బాపురావు తెలిపారు. జూనియర్ అసిస్టెంట్ మల్లేష్, పంచాయతీ కార్యదర్శులు ఉదయ్‌కుమార్, సత్యనారాయణ పాల్గొన్నారు.



తాళ్లపేటలో అధికారం పార్టీ ఫెక్సీని తొలగిస్తున్న గ్రామ పంచాయతీ సిబ్బంది



జైపూర్‌లో ఫ్లెక్సీలు తొలగిస్తున్న సిబ్బంది

మండల సర్పంచ్, ఎంపీటీసీ రిజర్వేషన్లు ఖరారు



దండేపల్లి మండల పరిషత్ కార్యలయం

దండేపల్లి సెప్టెంబరు 30 (ఆంధ్రజ్యోతి): దండేపల్లి మండల ఎంపీటీసీ లు, సర్పంచ్‌ల రిజర్వేషన్లను అధికారికంగా ఖరారు చేస్తూ కలెక్టర్ అధికారి కంగా గెజిట్ విడుదల చేశారని ఎంపీడీవో ప్రసాద్ తెలిపారు. మండల జడ్పీటీసీ బీసీ జనరల్, ఎంపీపీ జనరల్ మహిళకు కేటాయించారు. మండలంలోని 31 గ్రామ పంచాయతీలోని సర్పంచులు. 14 ఎంపీటీసీల స్థానాల్లో రిజర్వేషన్ ఈవిధంగా ఉన్నాయి.

ఎంపీటీసీల రిజర్వేషన్లు ఇలా

●మండలంలోని 14 ఎంపీటీసీ స్థానాలకు రిజర్వేషన్లు ఇలా తాళ్లపేట (ఎస్టీ జనరల్), దండేపల్లికి (ఎస్సీ మహిళ), లింగాపూర్‌కు (ఎస్సీ జనరల్), నెల్కి వెంకటాపూర్‌కు (ఎస్సీ జనరల్), చింతపల్లికి (బీసీ మహిళ), లక్ష్మి కాంతపూర్‌కు (బీసీ మహిళ), మామిడిపల్లికి (బీసీ జనరల్), నంబాలకు (బీసీ జనరల్), నర్సాపూర్‌కు (బీసీ జనరల్), పెద్దపేటకు (బీసీ జనరల్), గూడెం, కోర్విచెల్మ, మేదరిపేట, వెల్గనూర్ ఎంపిటిసి స్థానాలకు (అన్ రిజ ర్వుడు జనరల్)లకు కేటాయించారు.

సర్పంచుల..

●మండలంలోని 31 జీపీలలో సర్పంచు స్థానాల రిజర్వేషన్ ప్రకారం కొత్తమామిడిపల్లికి (ఎస్టీ జనరల్), చెల్కగూడకు (ఎస్టీ మహిళ), గూడెంకు (ఎస్టీ జనరల్), కోర్విచెల్మ (ఎస్టీ మహిళ), ముత్యంపేటకు (ఎస్టీ జనరల్), రాజుగూడకు (ఎస్టీ మహిళ), దండేపల్లికి (ఎస్టీ జనరల్), కర్ణపేటకు (ఎస్టీ జనరల్), నెల్కివెంకటాపూర్‌కు (ఎస్టీ మహిళ), తాళ్లపేటకు (ఎస్టీ జనరల్), వందూర్‌గూడకు (ఎస్టీ మహిళ), లింగాపూర్‌కు (ఎస్సీ మహిళ), గుడిరేవుకు (ఎస్సీ మహిళ), నర్సాపూర్‌కు (ఎస్సీ జనరల్), ద్వారకకు (ఎస్సీ జనరల్), నాగసముద్రంకు (ఎస్సీ జనరల్), కొండాపూర్‌కు (బీసీ మహిళ), మేదరిపేటకు (బీసీ మహిళ), అల్లీ పూర్‌కు (బీసీ మహిళ), మామిడిపల్లికి(బీసీ మహిళ), ధర్మారా వుపేటకు (బీసీ జనరల్), కాసిపేటకు (బీసీ జనరల్), లక్ష్మి కాంతపూర్‌కు (బీసీ జనరల్), రెబ్బనపల్లికి (బీసీ జనరల్), వెల్గనూర్ (యుఆర్ మహిళ), కన్నెపల్లికి (యుఆర్‌మహిళ), తానిమడుగు(యుఆర్ మహిళ), చింతపల్లికి (యు.ఆర్ జనరల్), నంబాలకి (యుఆర్ జనరల్), పెద్దపేటకి (అన్ రిజర్వుడు జనరల్)లకు రిజర్వేషన్‌లను కేటాయించారు.



ఆంధ్రజ్యోతి

8



కుమరం భీం
జిల్లా వార్తలు

బుధవారం 1 అక్టోబరు 2025



జిల్లాలో 30 పోలీసు యాక్టు అమలు

ఆసిఫాబాద్, సెప్టెంబరు 30 (ఆంధ్రజ్యోతి): శాంతిభద్రతల దృష్ట్యా జిల్లా వ్యాప్తంగా ప్రశాంతా వాతా వరణ పరిస్థితులను మరింత సవ్యంగా కొనసాగించడానికి సెప్టెంబరు 30 నుంచి అక్టోబరు 31 వరకు జిల్లా అంతటా 30 పోలీసు యాక్టు అమలులో ఉంటుందని జిల్లా ఎస్పీ కాంతిలాల్ పాటిల్ అన్నారు. జిల్లా పోలీసు కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎస్పీ మాట్లాడారు. 30 పోలీసు యాక్టు అమలులో ఉన్నందున ముందస్తు అనుమతులు లేకుండా ఎలాంటి ప్రజా సమావేశాలు, ఊరేగింపులు, ధర్నా, బహిరంగ సభలు తదితర ప్రజలు గుమికూడి ఉండే విధంగా కార్యక్రమాలు నిర్వహించడానికి వీలు ఉండదని చెప్పారు. నిషేధిత ఆయుధాలు, దురుద్దేశంతో నేరాలకు ఉసి గొలిపే ఎటువంటి ఆయుధాలు కలిగి ఉండరాదని తెలిపారు. ప్రజా జనజీవనానికి ఇబ్బంది, చిరాకు కలిగించేందుకు దారి తీసే ఇబ్బందకర ప్రజా సమావేశాలు, జన సమూహం లాంటివి పూర్తిగా నిషేధమని చెప్పారు. లౌడ్ స్పీకర్లు, డీజేలు వంటివి నిషేధమని తెలిపారు. ప్రచార రథాలు, మైకులు, తది తర అధిక శబ్ద పరికరాలను నిషేధించామన్నారు. నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు ఉంటాయని తెలిపారు.

ముగిసిన బతుకమ్మ సంబరాలు

లింగాపూర్, సెప్టెంబరు 30 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలో మంగళవారం బతుకమ్మ సంబరాలు ఘనంగా ముగిశాయి. మహిళలు పెద్ద సంఖ్యలో బతుకమ్మ వేడుకల్లో పాల్గొని పాటలతో హోరెత్తించారు. ఆలయ ప్రాంగణాల్లో, వీధులు, కూడళ్ల వద్ద మహిళల బతుకమ్మ ఆటల సందడి కనువిందు చేసింది. కార్యక్ర మంలో గ్రామ పటేల్ గంగు, గ్రామనాయక్ కిరణ్, మాజీ సర్పంచ్ సుమలత ఈశ్వర్‌నాయక్‌తో పాటు స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.













నేతల ఆశలు ఆవిరి

- కలిసి రాని రిజర్వేషన్లు
- బీసీలకు పెరిగిన ప్రాతినిధ్యం
- స్థానిక సం'గ్రామం' షురూ

ఆసిఫాబాద్‌రూరల్, సెప్టెంబరు 30 (ఆంధ్రజ్యోతి): స్థానిక సం'గ్రామం' మొదలైంది. పల్లె పాలనలో పాలు పంచుకునేందుకు ఎదురుచూసిన వారి ఆశలను రిజర్వేషన్లు ఆవిరి చేశాయి. జడ్పీ చైర్మన్, జడ్పీటీసీ, ఎంపీటీసీ, సర్పంచ్ పదవుల రిజర్వేషన్లు ఖరారు కావడంతో ఏళ్ల నుంచి ఆ పదవులపై నేతలు పెట్టుకున్న ఆశలు ఆవిరయ్యాయి. అన్ని చోట్ల రిజర్వేషన్లు మారి పోవడంతో నేతల వ్యూహాలన్నీ తలకిందులయ్యాయి. జడ్పీ చైర్మన్ పదవిపై చాలా మంది సీనియర్ నేతలు ఆశలు పెట్టు కుంటూ వచ్చారు. తమ పార్టీలో ఈ పదవిని లక్ష్యంగా చేసుకొని కొంత కాలం నుంచి ఎదురు చూస్తున్న నేతలకు, పదవిని ఆశించి పార్టీలు మారిన నేతల లెక్కలు తారుమారయ్యాయి. మారిన రిజర్వేషన్లతో వారి ఆశలకు గండిపడినట్లయింది.

జాతకాలు తారుమారు..

పల్లెపోరుకు సై అంటూ కలలుగన్న నేతలకు రిజర్వేషన్లు కలిసి రాకపోగా.. మరి కొందరికి ముఖ్యంగా యువ నేతలకు రిజర్వేషన్లు కలిసి వచ్చాయి. లాటరీ పద్ధతిన అధికారులు రిజర్వేషన్లు ప్రకటించారు. దీంతో కొందరు ముఖ్య నేతలకు రిజర్వేషన్లు కలిసి రాలేదు. ఈసారి స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం బీసీలకు అమలు చేస్తూ రిజర్వేషన్లు ఖరారు చేయడంతో వారి ప్రాతినిధ్యం పెరగనుంది. 2019 ఎన్నికల్లో బీసీలకు ఎంపీపీ స్థానాలు రెండు కేటాయించగా తాజాగా ఆ సంఖ్య ఐదుకు చేరిం ది. జడ్పీటీసీ స్థానాలు మూడు ఉండగా ప్రస్తుతం ఆరుకు చేరింది. కాగా జిల్లాలో ఈసారి జడ్పీ చైర్మన్ స్థానాన్ని బీసీ జనరల్‌కు కేటాయించారు. 2019 ఎన్నికల్లో ఎస్టీ మహిల కావడంతో కోవ లక్ష్మి జడ్పీ చైర్‌పర్సన్‌గా ఎన్నికయ్యారు. ప్రస్తుతం పెద్ద నాయకులు ఇదే స్థానంపై ఆశలు పెట్టుకున్నట్లు పార్టీ వర్గాల్లో చర్చలు మొదలయ్యాయి. కానీ కొందరు బీసీ నాయకులకు సొంత మండలాల్లో రిజర్వేషన్లు కలిసి రాకపోవడంతో వారు ఆ రిజర్వేషన్ ఉన్న మండలాల్లో పదవిని సాధించేందుకు యత్నించే అవకాశాలు ఉన్నాయి. జిల్లాలో జడ్పీటీసీ స్థానం సిర్పూర్(యూ)లో జనరల్, లింగాపూర్‌లో జనరల్ మహిళ, జైనూరులో బీసీ జనరల్, తిర్యాణిలో బీసీ మహిళ, కెరమెరిలో బీసీ జనరల్, రెబ్బె నలో బీసీ మహిళ, కాగజ్ నగర్, కౌటాల మండలాల్లో బీసీ జనరల్ కావడంతో ఈ స్థానాల నుంచి పోటీచేసి గెలిచే వారికి జడ్పీ పగ్గాలు చేపట్టే అవకాశం దక్కుతుందని చెబుతున్నారు.

అయోమయంలో నాయకులు..

స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించిన రిజర్వేషన్లు కొందరు ఆశావహుల్లో అయోమయం కలిగిస్తోంది. ఈసారి పోటీ చేద్దామని భావిస్తున్న వారిలో కొందరికి అనుకూలంగా రావడం, మరి కొందరికి అవకాశం లేకుండా పోయాయి. రిజర్వేషన్లు అను కూలించిన వారు ఆయా పార్టీల పెద్ద నాయకులను ప్రసన్నం కోసం సంప్రదింపులు మొదలు పెట్టారు. ఎలగైనా తమకే అవకాశం కల్పించాలని నాయకులతో సంప్రదింపులు జరుపుతున్నారు. రిజర్వేషన్లు సీనియర్ నేతల ఆశలకు గండి కొట్టాయి. కీలకమైన జిల్లా పరిషత్ చైర్మన్ పద విని కైవసం చేసుకోవాలని భావించిన ప్రముఖ నాయ కుల ఆశలకు స్థానిక సంస్థల రిజర్వేషన్ ప్రక్రియ గండికొటింది. దీంతో సీనియర్ నాయకుల పరిస్థితి అగమ్యగోచరంగా మారింది.





కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలి

పెంచికలపేట, సెప్టెంబరు 30 (ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ప్రతీ కార్యకర్త కృషి చేయాలని ఎమ్మెల్సీ దండె విఠల్ అన్నారు. పెంచికలపేట మండలం ఎల్లూరు గ్రామంలో మంగళవారం పలువురు కాంగ్రెస్ పార్టీలో చేరడంతో వారికి కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లో విస్తృతంగా చాటి చెప్పాలన్నారు. కాంగ్రెస్ అములు చేసిన సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు తెలి యజేయాలని సూచిచారు. రాబోయే ఎన్నికల్లో పార్టీ బలపరిచే అభ్యర్థులను గెలిపించాని కోరారు. కార్యక్రమంలో రాజన్న, సదాశివ్, కృష్ణ, శంకర్‌గౌడ్, ఆశన్న, ఇలియాజ్, లహంచు తదితరులు పాల్గొన్నారు.



ఎమ్మెల్సీ దండె విఠల్ సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిన నాయకులు

బహిరంగసభకు తరలిరావాలి

ఆసిఫాబాద్‌రూరల్, సెప్టెంబరు 30 (ఆంధ్రజ్యోతి): కాగజ్‌నగర్‌లో వచ్చే నెల 5న నిర్వహించనున్న కార్మిక బహిరంగ సభకు ప్రజలు పెద్ద సంఖ్యలో తరలిరావాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి ముంజం శ్రీనివాస్ కోరారు. స్థానికంగా మంగళవారం నిర్వహించిన కార్యక్రమంలో బహిరంగ సభ పోస్టర్లను విడుదల చేశారు. కార్యక్రమంలో త్రివేణి, శ్రీకాంత్, కృష్ణమాచారి, నాగేష్, ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న సమ్మె

ఆసిఫాబాద్‌రూరల్, సెప్టెంబరు 30 (ఆంధ్రజ్యోతి): సమస్యలు పరిష్కరించాలని కోరుతూ కలెక్టరేట్ ఎదుట హాస్టల్ కార్మికుల సమ్మె కొనసాగుతోంది. సోమవారం నాటికి 19వ రోజుకున్నది. సమ్మెలో భాగంగా కళ్లకు గంతలు కట్టుకుని నిరసన వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనే తమ సమస్యలు పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో ఆ సంఘం నాయ కులు శ్యాంరావు, రాంబాయి, కోటయ్య, శశికళ, లక్ష్మి, తిరుపతి, శంకర్, సదాశివ్, రమేష్, శివరాం, యమున, తదితరులు పాల్గొన్నారు.

అధికారులు విధులను పకడ్బందీగా నిర్వహించాలి



మాట్లాడుతున్న కలెక్టర్ వెంకటేష్ దోత్రే

ఆసిఫాబాద్, సెప్టెంబరు 30 (ఆంధ్రజ్యోతి): సాధారణ పంచాయతీ ఎన్నికల నిర్వహణలో కేటాయించిన విధులను అధికారులు పకడ్బందీగా నిర్వహించాలని కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ సమావేశ వీసీ హాల్ నుంచి ఎస్పీ కాంతిలాల్ పాటిల్, అదనపు కలెక్టర్ దీపక్ తివారి, సబ్‌కలెక్టర్ శ్రద్ధశుక్లాతో కలిసి సర్పంచ్, వార్డు సభ్యులు, ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల నిర్వహణపై నోడల్ అధికారులు, తహసీల్దార్‌లు, ఎంపీడీవోలతో మంగళవారం సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మా ట్లాడుతూ జిల్లాలో ఎన్నిక ప్రవర్తన నియమావళి పకడ్బందీగా అమలు చేయాలని అన్నారు. నగదు అక్రమ మద్యం, చీరల పంపిణీ, ప్రభావితం చేసే వస్తువుల పంపిణీ చేయకుండా చర్యలు తీసుకోవాలని చెప్పారు. ప్రవర్తన నియమావళి అమలులో ఉందని తెలిపారు. సమావేశంలో జడ్పీ సీఈవో లక్ష్మీనారాయణ, డీపీవో భిక్షపతి, గ్రామీణా భివృద్ధి అధికారి దత్తారాం, డీపీఆర్‌వో సంపత్‌కుమార్, మైనార్టీ అధికారి నదీమ్, ముఖ్య ప్రణాళికాధికారి వాసుదేవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.









